చీకటిలో వెలుగు రేఖ

— జిలాని

"పది గంటలు అయింది ఇకనయినా లేరా స్నానానికి" వసుంధరమ్మ పిలుపు తన కొడుకును ఉద్దేశించి.

ఎం. కామ్ చదివాడు ప్రకాష్. ప్రస్తుతం నిరుద్యోగి. పదహారు నెలల నుంచి అతడు పెట్టని అప్లికేషన్, రాయని పరీక్ష, చేయని ఇంటర్వ్యూ అంటూ లేదు. రోజూ అతనిని ఏదో విధంగా నిందిస్తూ ఉండటం అలవాటయింది ఆ ఇంట్లో. అభిమానవంతుడు అయిన ప్రకాష్ మొదట్లో ఆవేశపడేవాడు. కాని, ఇప్పుడు తనని కాదు అన్నట్లు తప్పుకుంటుంటాడు సాధారణముగా.

"చెట్టంత కుర్రవాడు ఇంకా లేవకపోతే, ఇంటికి దరిద్రం, విడిచిపెట్టని శని, చుట్టుకుంటాయి" — పాతకాలపు మనిషి ప్రకాష్ బామ్మ హెచ్చరింపు అనునయం.

"అబ్బబ్బ మీ మాటలకు, అంతులేకుండా పోతుంది. అవి వింటుంటె ఎక్కడికయినా పారిపోవాలనిపిస్తుంది" అంటూ కాలకృత్యాలు తీర్చుకున్నాడు మెల్లగా ప్రకాష్.

"ఏరా ? నిన్న ఇంటర్వ్యూకి వెళ్లివచ్చావట గద ! ఏమయింది ? ఈ సారయినా వస్తుందంటావా" ప్రకాష్ బాబాయి పాపారావు మాట. ఆయన ఈరోజే ఉదయం ఆరు గంటలకు వేరే ఊరి నుంచి వచ్చాడు. వారిది ఉమ్మడి కుటుంబం.

"ఆ...ఇంకా ఏమవుతుంది ? దాన్నికూడా బూడిదలో కలిపేసి వచ్చుంటాడు. అయినా వీడి సోమరిపోతు ముఖము చూసి ఎవడయినా ఉద్యోగం కూడా ఇస్తాడా?" వ్యంగానికి హద్దు లేకుండా పలికింది ప్రకాష్ బామ్మ.

విసుగ్గా మళ్లీ మంచం మీద పడుకున్నాడు ప్రకాష్, గుండెల్లో శూలాల వంటి మాటలు దిగబడుతుంటె.

అయినా... ఈ మధ్యలో అసలు చదవటం లేదు మరిదిగారు, చదివి కష్టపడి రాసేవాళ్లకే గతిలేదు, ఇలా మంచానికి అతుక్కుపోయి పడుకుంటే ఇంకేం వస్తుంది ? — ప్రశ్నలా అడుగుతూ వ్యంగాన్ని ధ్వనింప చేసింది శాంత. ఆమె ప్రకాష్ పెద్ద ఒదినగారు. ఆమె ప్రకాష్‌కంటే పదిహేను ఏళ్ళు పెద్ద.

"ఒరేయ్ ! ఇంకా చదివితే కళ్ళుపోతాయి. చదివింది చాల్లేగాని ఇంక పడుకోరా. పరీక్షకు ప్రిపేరయ్యే వాళ్ళలో ఇంతకంటె, బాగా చదివేవాళ్ళు ఉంటారని. నేను అనుకోవటము లేదు" అని అభిమానంగా పలికే వదినేనా ఈమె. ఈమెది నాలుకా లేక తాటిపట్టా — అనుకున్నాడు ప్రకాష్.

వసుంధరమ్మ నిస్సహాయంగా చూస్తూ ఊరుకుంది.

"అలా రోగిష్టి వెధవలాగా, జీవచ్ఛవంలాగా, మంచానికి అతుక్కుపోయి పడుకోకపోతే, అలా బజారులోకి తగలబడి నాలుగు వీధులు తిరిగి, హుషారుగా ఉండరాదట్రా. అయినా నిన్నని ఏం లాభం. మీ నాయన్ని అనాలి, చదివించగానే

సరిపోయిందా ఏదో ఒక ఉద్యోగంలో పలుకుబడితో, ఇరికించాలని తెలియదు'' ఏకధాటిగా అంది ప్రకాష్ బామ్మ.

''నీతి, సంస్కారం, ఏకోశాన లేని ఈ రోజుల్లో మంచి తెలివయినా ఉండాలి, లేకపోతే డబ్బుకాని పలుకుబడికాని ఉండాలి. ఇవి లేకపోతే మనుగడ సాగించటం కష్టం ఈ లోకంలో. నువ్వింకా అలా బుద్ధావతారంలా కూర్చుంటే లాభం లేదురా. మీ నాన్నేమో ధర్మం ! ధర్మం! అంటూ న్యాయం చుట్టూ, ప్రాకులాడుతాడు. కాబట్టి బతుకు తెరువు చూసుకోవల్సిన బాధ్యత నీ మీదే ఉంది. ఇన్నాళ్ళు నీకు చెప్పలేదు. నీవు తెలుసుకుంటావని. కాని ఈరోజు చెప్పక తప్పటం లేదు'' అంటూ తలెత్తి చూశాడు ప్రకాష్ బాబాయి, ప్రకాష్‌వైపు.

కాని ప్రకాష్ అక్కడ లేదు, గుమ్మంలో ఉన్నాడు, బయటికి వెళుతూ భారమయిన హృదయంతో.

ఛీ!ఛీ! తనను నీచంగా చూస్తున్నారు. అందరూ తనని ఊరికే నిందిస్తున్నారు. అయినా తనేమి చేసాడని. రోజూ, కష్టపడి చదువుతూనే ఉన్నాడు ఆ పరీక్షలకని ఈ పరీక్షలకని.ఎం.కామ్ చదివి పదహారునెలలయినా, రోజూ ఇంటి పనులు అన్నీ కాకపోయినా కొన్నయినా చేస్తూనే ఉన్నాడు. నిన్న జరిగిన సంఘటన గుర్తొచ్చిందతనికి. ఇంట్లో అటు ఇటు తిరుగుతున్నాడు తను, నాన్నని ఇంటర్వ్యూ ఖర్చులకు డబ్బు ఎలా అడగాలా అని ? ఇంతలో చిన్న వదినకు తను అడ్డువచ్చానేమో ? ఆమె హడావుడిగా వస్తున్నదేమో ? తనకు తగిలి ఆమె హేండ్‌బాగ్ క్రిందపడి దానిలోని వస్తువులన్నీ చెల్లాచెదురయినాయి. ఆమె కోపంగా ఎంత క్రూరంగా అంది... కళ్ళు కలిపించటం లేదు ? నువ్వు ఉద్యోగం చేసి బయటకు వెళ్ళేదేమీ లేదు. వెళుతున్న వారికి కాళ్ళకి చేతులకి అడ్డువస్తు తిరగకపోతే ఆ మంచంపైనే పడుకోకూడదూ ? ఎప్పుడూ నీకు అలవాటేగా... అంటూ వెళ్ళి పోయింది హేండ్‌బాగ్ తీసుకొని. ఉద్యోగం చేస్తున్నదని గర్వం కాబోలు అనుకున్నాడు తను. సిగ్గుతో చచ్చిపోయాడు ఆరోజు. అవమానం భరించలేక అలా వీధిలోకి తిరిగి వస్తే... అలా వీధులవెంట పిచ్చి కుక్కలా తిరగకపోతే ఇంటి పనులు కాస్త చూడరాదుట్రా, ఊళ్ళో నీకు ఏం రాచకార్యాలున్నాయి అని చక్కబెట్టుకోడానికి వెళ్ళావు... అంది అమ్మ. ఆమె ఎప్పుడూ తనను పల్లెత్తు మాట అని ఎరుగదు. ఆమెకు వదిన మాటలు కోపాన్ని తెప్పించాయికాబోలు, ఆమెనేమి అనలేక, తన కోపాన్ని నా మీద చూపించింది. అవును తను అందరికి చిక్కుతున్నాడు అన్ని విషయాల్లోను. కారణం ఏదయినా తనను నిందించటం అలవాటయిపోయింది అందరికి. చివరకు అమ్మ కూడా. ఆ మాట అనుకున్నప్పుడు అతని కళ్ళలో కన్నీళ్ళు తిరిగాయి.

ఆరోజు అత్తయ్య వస్తే, ఆమె వచ్చీ రాక ముందే ప్రారంభించింది బామ్మ తన విషయం. ఉద్యోగం లేకుండా వెధవ లాగా తిరుగుతున్నాడని, ఉత్త బడుద్దాయిగా మారాడని, ఎందుకు పనికి రాని దద్దమ్మలా ఇంట్లోపడి ఉంటున్నాడని, మీ అమ్మాయికి, వాడి మీద ఆశ వదులుకుని వేరే సంబంధం ఖాయపర్చుకొమ్మని. అత్తయ్య నాలుగు మెటికలు విరిచి ఆ మధ్యాహ్నమే మళ్ళీ బండెక్కింది. ఛీ ! ఛీ ! అందరికి లోకువయిపోయాడు తను. ముందు ఈ ఇంటి నుంచి బయటికి వెళితేగాని బాగుపడడు తను. ఆలోచించుకొంటూ నడవసాగాడు.

ప్రకాష్ ! ప్రకాష్ ! అన్న పిలుపుతో ఆగి చూశాడు. ఎదురుగా సురేష్. ఏమిట్రా పట్టపగలే ఆలోచనల్లో వున్నావు.

ఏమిటన్నట్లు చూశాడు విసుగ్గా, క్రొత్త బట్టలు వేసుకొని ఉన్న సురేష్‌ని.

ఏరా ! ఈరోజు నా పుట్టినరోజని, నీవు తప్పకుండా రావాలని, మన ఫ్రెండ్స్ అంతా వస్తున్నారని అంత గట్టిగా నీకు నిన్న చెబితే అప్పుడే మరిచిపోయావా ? నీకోసం అంతా ఎదురు చూస్తున్నాం. నువ్వు తప్ప మిగతా అంతా వచ్చేశారు. నీ కోసం మీ ఇంటికి వెళ్ళి వస్తున్నాను. పద ! పద ! ఇంకా ఆలోచిస్తున్నావు... అంటూ అతని చెయ్యి పట్టుకొని లాగాడు దబాయింపుగా.

అతని ఆప్యాయతకు చలించి పోయాడు ప్రకాష్. కాని అక్కడికి వెళ్తే ఏం జరిగేది అతడు ఒకసారి గ్రహించి ఉన్నాడు. పోయిన నెలలో ఇలాగే పుట్టిన రోజని వెళ్తే ఎంత అవమానం జరిగింది. అందరూ తనను వింత పశువును చూసినట్లు చూశారు. ఇంకా ఉద్యోగం రాలేదా అని ఎగతాళి చేశారు. తను సిగ్గుతో బిక్కచచ్చిపోయాడారోజు. దాదాపు అక్కడున్న వాళ్ళంతా ఏదో విధంగా సంపాదిస్తున్నవారే. వాళ్ళముందు తలెత్తుకు పోలేక పోయాడు ఇంటికి వస్తున్నప్పుడు.

ఆనాటి తన దీన పరిస్థితికి కన్నీళ్ళు తిరిగాయి అతని కళ్ళలో.

సారీ రా ! నేను రాలేను. చేయి విదిలించుకుని మరో వైపు కదిలాడు.

వింతగా చూసి ఏమనుకున్నాడో ? ఏమో ? వెనక్కి తిరిగి వెళ్ళిపోయాడు సురేష్ వడివడిగా.

ఛీ! తను అలా ప్రవర్తించకపోతే బాగుండునేమో ! అనుకున్నాడు ప్రకాష్ ఒక్క క్షణం; అలా వీధులు తిరిగి తిరిగి ఇంటికి చేరాడు.

ఎదురుగా బామ్మ— ''అలా పది లంఖణాలు చేసినవాడిలా ముఖంపెట్టకు. మీనాన్నభోజనానికి కూర్చోని ఉన్నాడు. నువ్వు కూడా వెళ్ళి చెయ్యి. వాడుచూస్తేబాధపడతాడు'' ఏదోఅనబోయాడు ప్రకాష్, ఇంతలో అమ్మ —''రా ! రా ! ఆమె మాటలకు ఏంకాని. మీరూ రుకోండి అత్తయ్యా !'' ఎంతయినా తల్లి కదా.

భోజనానికి కూర్చోబోయాడు. ఇంతలో — ''అన్నయ్యా ! నీకు కవరు వచ్చింది పోస్టులో'' అంటూ కవరు తెచ్చియిచ్చింది పెద్ద చెల్లెలు అనుపమ.

నిర్వికారంగా చింపి చూశాడు. ''జాబ్ ఆర్డర్స్'' హైదరాబాదులో చిన్న ఉద్యోగం కంపెనీలో. రెండువందలయాభై రూపాయలు జీతం.

''అమ్మా ! నాకు ఉద్యోగం వచ్చింది'' సంతోషముగా చెప్పాడు. వివరాలు చెప్పాడు.

ఆమె ముఖములో కళ తప్పింది. చెప్పటం ప్రారంభించింది.

''బాబూ ప్రకాష్ ! ఇక్కడ నీకు ఏం తక్కువయిందనిరా, ఆ ఉద్యోగం కోసం వెళతానంటావు. ఆ రెండువందలయాభై రూపాయలతో ఆ భాగ్యనగరంలో మూడు పూట్ల భోజనము అయినా చేయగలుగుతావా సరిగ్గా. ఆలస్యం అయినా మంచి ఉద్యోగంలో చేరాలిగాని అలా ప్రైవేటు కంపెనీలలో వారి దయా ధర్మం మీద జీవించే ఉద్యోగాలలో చేరితే చివరకు నష్టపోయేది మనమే. నిన్ను మందలిస్తున్నది, ఇంకా శ్రమపడి మంచి ఉద్యోగంలో చేరతావని కాని ఇటువంటి చిన్న ఉద్యోగంలో చేరమని కాదు. ఇంటినుండి వెళ్ళిపోయి నీ బతుకు నిన్ను బతకమనికాదు. నువ్వక్కడ వస్తులతో, సరి అయిన ఇల్లు లేక, ఇంటిని అద్దెకు తీసుకొనే స్తోమతే లేక, సరి అయిన బట్టలేక, తిండికి అలమటించిపోతుంటే, మేమిక్కడ హాయిగా ఎలా ఉండగలుగుతామనుకున్నావు. వద్దురా ! నా మాట విను. అందులోను అది పల్లెకాదు భాగ్యనగరం, అందులో నువ్వు ఉండలేవన్నది నిర్వివాదంశం. ఏమండీ ! మీరయినా చెప్పండి. వాడిని వెళ్ళవద్దని చెప్పండి. పైమెరుగులకు మోసపోవద్దని చెప్పండి. నాకు కడుపుకోత పెట్టవద్దని చెప్పండి'' గద్గదమయింది ఆమె స్వరం.

'తల్లి మనసు' ఎలా ఉంటుందో ప్రత్యక్షంగా చూశాడు ప్రకాష్. ఆశ్చర్యంగా చూడసాగాడు. కాని అతని నిర్ణయం మారలేదు. తండ్రి వైపు చూశాడు భావరహితంగా, ఆయనేం చెపుతాడో వినాలన్న కుతూహలాన్ని కనపరుస్తూ.

''నేనయితే ప్రకాష్‌ని వెళ్ళమంటున్నాను ఆ ఉద్యోగానికి'' అన్నాడు.

ఆనందముగా చూశాడు ప్రకాష్ తన తండ్రి వైపు. తనకు కొండంత అండ తన తండ్రి అనుకున్నాడు మనస్సులో.

''ఏమండీ ! మీరేనా ఆ మాట అంటున్నది. నా కళ్ళల్లోకి చూసి చెప్పండి.'' నిలదీసింది వసుంధరమ్మ.

''అవును ! వసుంధర నేనే చెబుతున్నాను ఆ మాటను. ఈనాటి సమాజం పరిస్థితి తెలుసు మనకు. అందరు ఆఫీసర్లు, మేనేజర్లు,

డాక్టరు సలహాలు
డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

ఎం. బి. కె. – బెండమూర్లంక

నేనో దురదృష్టవంతురాలిని. చిన్నప్పట్నుంచి నడవలేను. కాళ్ళు మెలికలు తిరిగిపోయాయి. తల్లిని గూడా పోగొట్టుకున్నాను. కుటుంబ సభ్యులు చాలా చులకనగానూ, నీచంగానూ నేను బ్రతకడమే దండగన్నట్లు చూస్తున్నారు. నీకు పెళ్ళికాదు, జీవితాంతం పోషించాలి. ఎక్కడికైనా పొమ్మని తిడతారు, ఎక్కడికి పోగలను ? చావాలనే కోరికను బలవంతంగా ఆపుకుంటున్నాను. జీవితంలో చిన్న మార్పుకోసం ఆశతో ఎదురుచూస్తూ ఆవేదనతో కృంగిపోతున్న తరుణంలో జూన్ 26 న తేదీ ఒక దినపత్రిక ఆదివారం అనుబంధం పేపర్లో కెనడాలో ముర్రే అనే అతనికి ప్రమాదవశాత్తు చేతులు నరకాల్సిరావం, ఆ తరువాత ఆస్థానంలో కృత్రిమ చేతులు అమర్చటం, వాటితో అతను తన పనులన్నీ చేసుకోవటం చదివి నాలో చిన్న ఆశ. నా కాళ్ళు కూడా తొలగించి కృత్రిమ కాళ్ళు అమర్చేందుకు వీలుంటుందా ? మన దేశంలో ఎక్కడ చేస్తారు ? ఎంత ఖర్చవుతుంది ?

★ మీరు మద్రాసులోగాని, హైదరాబాద్‌లోగాని, విశాఖపట్నం, గుంటూరు మొదలయిన చోట్లగాని, మెడికల్ కాలేజీ ఆస్పత్రులలో ఆర్థోపీడిక్ డిపార్టుమెంటులో చూపించుకొని వారి సలహా పొందటం మంచిది. బీదవారికి, ఉచిత సౌకర్యాలు ఉన్నాయి. స్థానిక లయన్స్ క్లబ్బు, లేక రోటరీ క్లబ్బువారు తప్పక సహాయం చేస్తారు. వారిని కలవండి.

ఏ. ఏ. – అలహాబాద్

మా అబ్బాయికి 3 సంవత్సరములు నడుస్తున్నవి. ఇంకా మాటలు రాలేదు. నాకు చాలా విచారముగా వున్నది. మాటలు రావటానికి ఏమి చెయ్యమంటారు ?

★ ముందు ఇ. ఎన్. టి. వైద్యులకి చూపించండి. నాలుక, చెవులు, వోకల్ కార్డ్స్ సరిగా ఉన్నాయని తీర్మానించుకోవటం అవసరం.

పి. ఎస్. ఆర్. – భిలాయి

నా వయస్సు 47 సంవత్సరములు. సంవత్సరము క్రితం నుండి నా కనుబొమ్మలు తెల్లబడుచున్నవి. 60 సంవత్సరములు దాటితే పర్వాలేదుగాని, ఇప్పటినుండి ఈ తెలుపుదనము చూడటానికి అసహ్యముగా వున్నది. దీనికేమైనా నివారణోపాయము వున్నదా ?

★ దీనికి ప్రత్యేక నివారణ లేదు. మెలనిన్ పిగ్‌మెంట్ మెటబాలిజంలో పుట్టుకతోనే వచ్చే అవకతవకలవల్ల ఇలా జరుగుతాయి.

పుట్టుకతోనే అవలక్షణం ఉన్నా తెల్లబడటం మటుకు కొన్ని ఏళ్ళ తర్వాత జరుగుతుంది.

కె. ఎస్. – రాజమండ్రి

మా అమ్మగారికి మడమలు నెప్పిగా వుంటున్నాయంటున్నారు. కూర్చొని లేచినా, పడుకొని లేచినా నడవడానికి చాలా బాధపడుతున్నారు. దీనికి ఏ మందులు వాడాలి ?

పై పూతగా రిలాక్సిన్ అయింట్‌మెంట్ గాని, రూబ్రిసాల్ ఆయింట్‌మెంటుగాని వాడండి. వైద్యుల సలహా మేరకు లోనికి మాత్రలు వాడవచ్చును. ★

చీకటిలో వెలుగు రేఖ

కావాలనుకుంటె ప్రస్తుత పరిస్థితుల్లో అది గొంతెమ్మ కోరికే అవుతుంది. చదువుకునేవాళ్ళు ఎక్కువ అయిపోయారు దేశంలో. నిజానికి చెప్పాలంటె వ్యాపారస్తులు మనకంటె ఎంతో తెలివయినవారు. వారిలో చదువుకునేవారు ఎక్కువ ఉండరు. కాని వారిదగ్గర లక్షలు మురుగుతున్నాయి, కేవలం అవి అక్రమముగా సంపాదించారనుకోవటం అవివేకం. తెలివి, అదృష్టం కలసి తెచ్చిన సంపద వారి కది. తెలివయినవాడు ఏ రంగంలోనయినా రాణిస్తాడనటం నిర్వివాదంశం. ఇప్పుడితను కేవలం రెండు వందల యాభై రూపాయిల జీతంమీదే చేరవచ్చు. నిజమయిన తెలివి కలవాడే అయితే తన కృషితో కంపెనీ లాభాలను అపరిమితంగా పెరిగేటట్లు చేయవచ్చు. కంపెనీ యాజమాన్యం వారి అభిమానానికి పాత్రుడవవచ్చు. వారే దయతో అతన్ని ఆదుకోవచ్చు. ఒక స్థితికి వచ్చాక తనే స్వయం కృషితో మరొక కంపెనీని స్థాపించవచ్చు. ఇటువంటి ఉద్యోగాలను తనలాంటి అభాగ్యులకెందరికో ఇవ్వవచ్చు. కారు, బంగ్లా అన్ని హంగులు ఇచ్చే ఉద్యోగం కోసం వెదకటం కంటె అతి చిన్న ఉద్యోగంలో చేరి అతి తక్కువ వ్యవధిలో తనకు నచ్చినస్థాయికి ఎదగటం మంచిది. న్యాయాన్ని విడనాడని వాడు ఏనాటికయినా మంచి స్థాయికి వచ్చి తీరతాడు. పదిమంది అన్యాయం చేస్తున్నారు తను చేస్తుపోతే తప్పేమిటి ? తన ఒక్కడి వల్ల ప్రభుత్వం బాగుపడుతుందా ? అనుకోవటం కేవలం అవివేకం. న్యాయం చేసేవాళ్ళు పదిమంది అయితే అన్యాయం చేసేవాళ్ళు కూడా పదిమంది మాత్రమే ఉంటారు. మిగిలిన వారంతా తటస్థ మనస్కులు అయి ఉంటారు. వారు అన్యాయం అధర్మం చేస్తున్నవారిని చూసి తాము చేస్తే తప్పేమిటి అనే భావంతో అవినీతికి పాల్పడతారు. కాని వారు న్యాయంగా ఉన్నవారిని చూస్తే తమ తప్పను తెలుసుకుంటారు, అవినీతికి తిలోదకాలు ఇస్తారు. తటస్థంగా ఉన్నవాళ్ళు కూడా న్యాయం పక్షం చేరితే క్షణాల్లో ప్రభుత్వం అవినీతిని నిర్మూలించవచ్చు. అధర్మం పాటించే వారిని మార్చవచ్చు. వినకుంటె ఏరివేయవచ్చు. అదే న్యాయం చేసేవాళ్ళు అవినీతికి పాల్పడితే ఏమవుతుంది? సమాజం కుళ్ళు నింపుకుంటుంది. న్యాయం అన్న పదానికి అర్థం తెలీకుండాపోతుంది. ఇదంతా ఎందుకు చెపుతున్నానంటె నిన్ను ఉద్యోగంలో వేయించటం నాకు చిటికలోని పని. కాని నేనెందుకది చేయలేదు అంటె కారణం ఇది. తన స్వశక్తితో అధికస్థాయిలో నిలబడిన కొడుకును చూసుకోవాలని కాని, నామీద ఆధారపడి నిలబడిన కొడుకుని చూసుకోవాలనిలేదు. న్యాయం, తెలివి, ఉన్నవారికి ఏ రంగంలోనయినా పురోగమించడమేగాని తిరోగమించటం అంటూ ఉండదు. కాబట్టి ఈ రోజే నీవు బయలుదేరవచ్చు. నా ఆశీస్సులు నీకెప్పుడు ఉంటాయి.''

మెచ్చుకోలుగా చూసింది వసుంధర తన భర్తవంక. రేపు 'దీపావళి' అన్న సంగతి గుర్తు వచ్చింది ఆమెకు.

''ప్రకాష్ రేపు పండుగరా. రేపొక్క రోజు ఉండి వెళ్ళరా ! దీపావళి వెలుగులు నింపుకొని వెళ్ళరా !'' అంది వసుంధర.

''లేదమ్మా ! నేనీ రోజే వెళతాను. నాన్నగారు చెప్పింది విన్నావుకదా ! దీపావళి వెలుగులు, నేనా భాగ్య నగరంలోనే చూస్తాను. వర్తకులు తమ పాత కాతాలను రద్దుచేసి, క్రొత్త జీవితాన్ని, క్రొత్త సంవత్సరాన్ని, క్రొత్త కాతాలను రేపటి నుంచి ప్రారంభిస్తారు. నేను నా క్రొత్త జీవితాన్ని ఆ దీపావళి వెలుగులతో రేపటినుండి ప్రారంభిస్తాను. దీపావళి, దీపావళికి నాతో, నా జీవితంలో ఎదుగుదల కనిపించేట్టు, స్థాయి పెరిగేవిధంగాను, దేవుడిని ప్రార్థించి, నన్ను ఆశీర్వదించి పంపమ్మా !'' అన్నాడు ప్రకాష్ దృఢనిశ్చయంతోకూడిన 'కంఠంతో'.

''సరే ! తండ్రి కొడుకులు ఏకమయిం తర్వాత నేను మాత్రం ఏం చేస్తాను. మీ ఇష్టమే నా ఇష్టం' అంది సంతోషంగా వసుంధరమ్మ.

ఆ రోజు రాత్రి బయలుదేరాడు ప్రకాష్ దృఢ నిశ్చయంతోకూడిన నడకతో, దీపావళి వెలుగులతో తన క్రొత్త జీవితాన్ని ప్రారంభించాలనే సంకల్పంతో, తండ్రి మాటలు చెవుల్లో గింగురుమంటుండగా, తల్లి ఆశీస్సులు గుర్తుకు తెస్తుండగా, చీకటిలో వెలుగు రేఖ వైపు పయనిస్తూ. ★